బోనాలకు వేళాయె..

- నేత్రపర్వంగా అమ్మవారి ఆలయాల ముస్తాబు
- ఏర్పాట్లు పూర్తి చేసిన నిర్వాహకులు
- ఆలయాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు

మైలార్‌దేవ్‌పల్లి జూలై 27: ఆషాఢమాసం బోనాల ఉత్సవాలు, జాతర సంబురాలను ఘనంగా నిర్వహించేందుకు ఆయా ప్రాంతాల్లోని అమ్మవారి ఆలయాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. ఆదివారం బోనాలను నిర్వహించనున్న నేపథ్యంలో రంగురంగుల విద్యుత్ దీపాలు, పూలు, మామిడి ఆకులు, వేప కొమ్మలతో తీర్చిదిద్దారు. జీహెచ్ఎంసీ పారిశుధ్య విభాగం ఆధ్వర్యంలో ఆలయాల పరిసరాలను శుభ్రం చేసింది. ఆలయాల్లో భక్తుల కోసం ఉత్సవ కమిటీలు ఏర్పాటు చేసుకోని ఏర్పాట్లను పర్యవేక్షించి

బోరబండ పోచమ్మ ఆలయం వద్ద ఏర్పాట్లపై చర్చిస్తున్న ఏసీపీ వీరశేఖర్, కార్పొరేటర్ బాబా ఫసియుద్దీన్, అధికారులు

సర్వాంగ సుందరంగా ముస్తాబైన హైదర్‌గూడ పోచమ్మ ఆలయం

భారీ ఎత్తున నిర్వహించారు. ఆదివారం తెల్ల వారుజాము నుంచే మొక్కులు చెలించుకునేందుకు మహిళలు పెద్ద సంఖ్యలో రానుండడంతో ఆ మేరకు ఆలయాల వద్ద సౌకర్యాలు కల్పించారు. బోనాలు తెచ్చే మహిళలు, అమ్మవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అధికారులు, ఆలయ నిర్వాహకులు చర్యలు తీసుకుంటున్నారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేస్తున్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే బోనాలకు గుర్తింపు..

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బోనాలకు ఇంత పెద్ద స్థాయిలో గుర్తింపు లేదు. ప్రత్యేక తెలంగాణ ఏర్పడిన అనంతరం బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా గుర్తించింది. బీఆర్ఎస్ హయాంలోనే బోనాలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తూ ప్రత్యేక గుర్తింపు తీసుకువచ్చింది. అదేవిధంగా ఆలయాలకు ప్రభుత్వం నిధులను మంజూరు చేయడంతో పాటు ప్రభుత్వం తరపునే విద్యుత్ దీపాలు ఇతర సౌకర్యాలు కల్పించింది. దీంతో బోనాల ఉత్సవాలను ప్రజలు మరింత ఘనంగా నిర్వహిస్తూ వైభవాన్ని చాటుతున్నారు.

బండ్లగూడ జాగీర్ పరిధిలో..

బండ్లగూడ : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఆదివారం జరుగనున్న బోనాలకు అధికారులు, ప్రజాప్రతినిధులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఆలయాలకు రంగులు అద్దారు. అమ్మవార్లను అలంకరించారు. స్వాగత తోరణాలు ఏర్పాటు చేశారు. దేవాలయాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చర్యలు తీసుకున్నారు. రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అన్ని ఆలయాల వద్ద ఆలయ కమిటీలు ఏర్పాట్లు చేశాయి.

బోరబండ బోనాలకు విచ్చేయనున్న ప్రముఖులు

ఎర్రగడ్డ : బోరబండలో ఆదివారం జరిగే బోనాల జాతరకు నిర్వాహకులు అన్ని ఏర్పాట్లను పూర్తిచేశారు. బస్ టెర్మినల్ వద్ద ఉన్న పోచమ్మ ఆలయం వేడుకలకు సిద్ధమైంది. ప్రముకులు రానుండటంతో శనివారం ఏసీపీ వెంకటరమణ, బోరబండ ఇన్‌స్పెక్టర్ వీరశేఖర్, బల్దియా అధికారులతో కలిసి కార్పొరేటర్ బాబాఫసియుద్దీన్ పర్యటించి భద్రత, ఏర్పాట్ల గురించి పరిశీలించారు.

ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి

పనులను ప్రారంభిస్తున్న నార్సింగి మున్సిపల్ వైస్‌పర్సన్ నాగపూర్ణ, తదితరులు

మణికొండ, జూలై 27: ప్రజా అవసరాలపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని నార్సింగి మున్సిపాలిటీ వైస్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ తెలిపారు. మంచిరేవులలో రూ.40లక్షల వ్యయంతో యాదవ్, గుల్లకడి గ్రేవ్‌యార్డ్స్ నిర్మాణ పనులను శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాత్‌రూమ్స్, కాంపౌండ్ వాల్స్, బెంచీలు తదితర సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. పనులను శరవేగంగా పూర్తి చేస్తామన్నారు. అభివృద్ధి పనులకు ప్రజలు తమ పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ప్రవీణ్‌రెడ్డి, కౌన్సిలర్ లంకల పద్మవీరారెడ్డి, డీఈ నర్సింహా, ఏఈ శ్రీనివాస్, మాజీ వైస్ ఎంపీపీ లంకల పాపిరెడ్డి, వరదయ్య పంతులు, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీరాములు, లక్ష్మణ్, రవి, సత్తన్న, సతీశ్, జంగన్న, శంకర్ తదితరులున్నారు.

సకాలంలో పనులు పూర్తి చేయాలి

వ్యాయామశాల భవన నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న వైర్మన్ నరేందర్ తదితరులు

మణికొండ, జూలై 27: అభివృద్ధి పనుల్లో నాణ్యతతో సకాలంలో పూర్తి చేయాలని మణికొండ మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్ సూచించారు. శనివారం మున్సిపాలిటీ పరిధిలోని 18వ వార్డులో వ్యాయామశాల భవన నిర్మాణ పనులను అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. వ్యాయామశాలలో అధునాతన పద్ధతిలో పరికరాలను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి పనులకు సహకరించాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ పురుషోత్తం, లక్ష్మీనారాయణ, కోఆప్షన్ సభ్యుడు అహ్మద్‌ఖాన్, నాయకులు ముత్యాలు, నరేశ్, కిరణ్‌కుమార్, మహేశ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పుట్‌పాత్ ఆక్రమణల తొలగింపు

ఎర్రగడ్డ, జూలై 27: ఎర్రగడ్డ ప్రధాన రహదారికి ఇరువైపులా పుట్‌పాత్‌లపై లెక్కలేనన్ని ఆక్రమణలు వెలిశాయి. దీంతో ట్రాఫిక్ చిక్కులు తలెత్తుతున్నాయి. ఆర్టీసీ బస్ షెల్టర్లను ఆనుకొని దుకాణాలు వెలిశాయి. ఫలితంగా బస్సులను నడిరోడ్డుపై ఆపాల్సిన పరిస్థితి. దీంతో బల్దియా అధికారులు శనివారం పోలీసు బందోబస్తుతో మెయిన్ రోడ్డుపై ఆక్రమణలను తొలగింపజేశారు.

అలరించిన బుజ్జాయిలు

వెంగళరావునగర్, జూలై 27: బోనాల వస్త్రాల్లో బుజ్జాయిలు అలరించారు. చిట్టి పొట్టి చిన్నారులు సంప్రదాయ దుస్తుల్లో అందంగా ముస్తాబై ఉపాధ్యాయుల్ని, తల్లిదండ్రుల్ని ఆకట్టుకున్నారు. జవహర్‌నగర్‌లోని శ్రీనిధి కిడ్స్ క్యాస్టిల్‌లో బోనాల ప్రాధాన్యతను తెలియపర్చాలన్న ఉద్దేశంతో కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల డైరెక్టర్ కొల్లి లక్ష్మణ్‌రావు తెలిపారు. ప్రిన్సిపాల్ కె.గీత, వైస్ ప్రిన్సిపాల్ విమల, రాజేశ్వరి, భార్గవి పాల్గొన్నారు.

గర్భాశయ క్యాన్సర్‌పై మహిళ లకు అవగాహన

బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న డాక్టర్ ప్రభావతి, డాక్టర్ రేణుకపూర్, డాక్టర్ జమునాదేవి, సుహాస్‌రావు

ఖైరతాబాద్, జూలై 26: దేశ వ్యాప్తంగా లక్ష మంది యువతులకు గర్భాశయ క్యాన్సర్‌పై అవగాహన కల్పించాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ ప్రభావతి తెలిపారు. అసోసియేషన్ 75 ఏండ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా శనివారం సోమాజిగూడలోని కార్యాలయంలో ఆమె మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రపంచంలోనే సర్వైకల్ క్యాన్సర్‌తో మన దేశంలో అధిక మరణాలు సంభవిస్తున్నాయని, ప్రతి ఐదు నిమిషాల్లో ఒక మహిళ చనిపోతుందని తెలిపారు. అవగాహన లోపమే ఈ మరణాలకు కారణమవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యంగా మహిళల్లో గర్భాశయ, రొమ్ము, రెక్టమ్ క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. హెపేపీ వ్యాక్సిన్ ద్వారా క్యాన్సర్ రాకుండా నిరోధించవచ్చని చెప్పారు. 9 నుంచి 15 సంవత్సరాల లోపు ఆడపిల్లలకు ఆర్నెళ్లకో డోస్ చొప్పున రెండు చొప్పున వేసుకోవాలని, పెండ్లి తర్వాత కూడా నిర్దేశిత డోస్‌లు వేసుకోవచ్చని అన్నారు. ప్రస్తుతం జీ9 వ్యాక్సిన్ కూడా అందుబాటులోకి వచ్చిందని, ఈ టీకా ద్వారా పెద్దపేగు, ఆనల్ క్యాన్సర్‌ను నివారించవచ్చన్నారు. అనంతరం ఫ్యామిలీ ప్లానింగ్ అసోసియేషన్ కార్యక్రమాల బ్రోచర్లను అసోసియేషన్ జీఎం డాక్టర్ రేణుకపూర్, గైనకాలజిస్ట్ డాక్టర్ జమునా దేవి, సభ్యులు సుహాస్‌రావుతో కలిసి ఆవిష్కరించారు.

పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించాలి

సదస్సులో మాట్లాడుతున్న పత్తిపాక మోహన్

హిమాయత్‌నగర్, జూలై 27: విద్యార్థులు చిన్నప్పటి నుంచే కథా రచనలపై మక్కువ పెంచుకుకోవాలని డాక్టర్ మాడభూషి రంగచార్య స్మారక సంఘం రాష్ట్ర కన్వీనర్ లలితాదేవి, రచయిత్రి పైడిమర్రి గిరిజ, ఆక్స్‌ఫర్డ్ గ్రామర్‌స్కూల్ డైరెక్టర్ మణికొండ ప్రార్థన, డాక్టర్ పత్తిపాక మోహన్ సూచించారు. శనివారం హిమాయత్‌నగర్ ఆక్స్‌ఫర్డ్ ఆడిటోరియంలో విద్యార్థులకు కథా రచనపై అవగాహన సదస్సు నిర్వహించారు. నేటి తరం చిన్నారుల అంతరంగాలకు అనుగుణంగా రచనలు చేసి వారిలో సృజనాత్మక శక్తిని, భాషా ప్రయోగాభివృద్ధిని, పటిమను పెంపొందించాలన్నారు. నగరంలోని 18 స్కూల్స్ నుంచి 220 మంది విద్యార్థులు హాజరై వివిధ కథలను రాశారు. ప్రతినిధులు శాంతారావు, డాక్టర్ వీఆర్‌శర్మ, చాప్లిన్, వెంకటరమణ, డాక్టర్ బాలాచారి, నీరజ, హారిక, శ్యామల పాల్గొన్నారు.

అన్నం పెట్టేవారే నిజమైన సేవకులు

భోజనం ప్యాకెట్లు అందజేస్తున్న పర్యతాలు, ప్రభు ముదిరాజ్ తదితరులు

శంషాబాద్ రూరల్, జూలై 27: ఆకలితో ఉన్నవారికి అన్నం పెట్టిన వారే నిజమైన సేవకులని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు అన్నారు. శనివారం శంషాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు అన్నెపు ప్రభుముదిరాజ్ తల్లి నీలమ్మ వర్ధంతి సందర్భంగా 2 వేల మందికి భోజనం అందజేశారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నర్రగిరి, అరుణ్, శైలేందర్, శ్రీను, చారి, ప్రశాంత్, రాజు, ఉదయ్, అంబటి సురేశ్, సతీశ్, లింగం, రాజేశ్, కుమార్, ప్రభాకర్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

అపరిశుభ్రంగా మండల పరిషత్ కార్యాలయాలు

- పట్టించుకొని అధికారులు

తాసీల్దార్ కార్యాలయం ఎదుట నిలిచిన నీరు

శంషాబాద్ రూరల్, జూలై 27: స్వచ్ఛ గ్రామాలుగా తయారు చేయడమే లక్ష్యంగా పని చేస్తున్నామని ఒక వైపు అధికారులు చెబుతున్నారు. కానీ ఆచరణలో మాత్రం అందుకు భిన్నంగా ఉన్నాయని ప్రజలు వాపోతున్నారు. శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయం, తాసీల్దార్ కార్యాలయం, మీ సేవా కేంద్రాలకు నిల్యం వందలాది మంది వస్తుంటారు. కానీ మండల పరిషత్ కార్యాలయమే అపరిశుభ్రంగా ఉండడంతో ప్రజలకు ఇబ్బందులు తప్పడంలేదు. శంషాబాద్ మండల పరిషత్ కార్యాలయాల ఎదుట ముగురు నిల్వడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. మండల పరిషత్ కార్యాలయాల ఎదుటే ఇలా ఉంటే గ్రామాల పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునని పలువురు విమర్శిస్తున్నారు. సంబంధిత అధికారులు స్పందించి మండల పరిషత్ కార్యాలయం పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చూడాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న నార్సింగి మున్సిపల్ వైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణ

మణికొండ, జూలై 27: విద్యార్థుల జీవితాలకు బంగారు బాటలు వేసేందుకు ఉపాధ్యాయులు శ్రమిస్తూ విద్యాబుద్ధులు నేర్పిస్తారని నార్సింగి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మైలారం నాగపూర్ణశ్రీనివాస్ అన్నారు. మంచిరేవుల మండల ప్రాథమిక పాఠశాలలో టీచర్లుగా పని చేస్తున్న రవి, రాములు బదిలీ కావడంతో శనివారం వీడ్కోలు పలికారు. అనంతరం ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ లంకల పద్మ, మాజీ వైస్ ఎంపీపీ పాపిరెడ్డి, మాజీ సర్పంచ్‌లు సంజీవ రెడ్డి, ప్రవీణ్‌యాదవ్, లక్ష్మణ్, రవి, క్యాతం దశరథ్, కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు శ్రీరాములు, క్రాంతి, ఆష్జల్, సతీశ్ తదితరులు పాల్గొన్నారు.

30న తాజ్‌కృష్ణలో కులగణన, రిజర్వేషన్ల పెంపుపై సదస్సు

ఖైరతాబాద్, జూలై 27: బీసీ ఇంటలెక్చువల్ ఫోరం ఆధ్వర్యంలో కులగణన, స్థానిక సంస్థలు, రిజర్వేషన్ల పెంపుపై సదస్సు నిర్వహిస్తున్నట్లు రిటైర్డ్ ఐఏఎస్ అధికారి చిరంజీవులు తెలిపారు. శనివారం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆహ్వాన పత్రికను ప్రొఫెసర్లు తిరుమలి, సింహాద్రితో కలిసి ఆవిష్కరించారు. అనంతరం చిరంజీవులు మాట్లాడుతూ.. 30న జరిగే సదస్సులో బీసీ రిజర్వేషన్లు, కులగణన, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణపై చర్చ ఉంటుందన్నారు. సమావేశంలో పర్వతం వెంకటేశ్వర్లు, బీసీ టైమ్స్ ఎడిటర్ సూర్యారావు, యాదగిరి, కేవీ గౌడ్, ప్రొఫెసర్ ప్రభంజన్‌యాదవ్, రాజు, కరుణాకర్ పాల్గొన్నారు.

ప్రకృతి పరిరక్షణ వేడుకలు



ర్యాలీని ప్రారంభిస్తున్న జాస్మిన్ జగన్నాథం

జూబ్లీహిల్స్, జూలై 27: ప్రకృతి పరిరక్షణ దినోత్సవం సందర్భంగా శనివారం జాస్మిన్ హైస్కూల్ చైర్మన్ జగన్నాథం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. రాజీవ్‌నగర్‌లో ఉచితంగా మొక్కలు పంపిణీ చేశారు. ప్రిన్సిపాల్ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పాఠశాలలో బోనాలు

శ్రీకృష్ణానగర్ పాఠశాలలో బోనాల పండుగలో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు

యూసుఫ్‌గూడ శ్రీకృష్ణానగర్‌లోని శ్రీసాయిసరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో బోనాల వేడుకలు అంబరాన్నంటాయి. పాఠశాల వ్యవస్థాపకులు భవానిశంకర్ ముఖ్యఅతిథిగా పాల్గొని బోనాల విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ప్రకృతి పరిరక్షణ దినోత్సవం పురస్కరించుకుని విద్యార్థులు ప్రకృతిని పరిరక్షించేందుకు పలు ప్రదర్శనలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చోరీల బాట.. యువకుడు, ఇద్దరు మైనర్ల అరెస్ట్

నారాయణగూడ పీఎస్‌లో వివరాలు వెల్లడిస్తున్న ఇన్‌స్పెక్టర్ చంద్రశేఖర్

హిమాయత్‌నగర్, జూలై 27: రాత్రి వేళ్లలో దాడులు చేసి దోపిడీలకు పాల్పడుతున్న ఇద్దరు మైనర్లు, ఓ యువకుడు నారాయణగూడ పోలీసులకు చిక్కారు. శనివారం నారాయణగూడ పీఎస్‌లో ఇన్‌స్పెక్టర్ యు.చంద్రశేఖర్, డీఎస్సై వెంకటేశ్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. కీసరలో ఉండే చామల శంకరయ్య గౌడ్(41) ఆటో డ్రైవర్. ఇటీవల బషీర్‌బాగ్ హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ సమీపంలో ఆటోలో నిద్రిస్తుండగా బైక్‌పై ముగ్గురు యువకులు వచ్చి శంకరయ్యగౌడ్ ఫోన్ చోరీ చేసేందుకు యత్నించగా, గట్టిగా పట్టుకున్నాడు. ఆగంతకులు భుజంపై కత్తితో దాడిచేయగా భుజానికి గాయమైంది. దవాఖానలో చికిత్స అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అదేవిధంగా బాలాజీనగర్‌కు చెందిన అంబోతు గణేశ్(25) నారాయణగూడ రెడ్డికాలేజీ సమీపంలో సెల్‌లో వీడియో చూస్తుండగా అతని ఫోన్‌ను సైతం లాక్కునేందుకు యత్నించగా గణేశ్ వదలకపోవడంతో కత్తితో దాడిచేసి పారిపోయారు. దీంతో గణేశ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. రెండు కేసులు ఒకే తరహాలో జరిగాయని గుర్తించి ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. సీసీ పుటేజీల ఆధారంగా నిందితుల కోసం గాలించారు. కాచిగూడ రైల్వేస్టేషన్ వద్ద అనుమానాస్పదంగా సంచరిస్తున్న పి.నవీన్‌కుమార్(సుల్తాన్‌బజార్)తో పాటు కాచిగూడకు చెందిన ఇద్దరు మైనర్లను పోలీసులు అదుపులోకి తీసుకొని విచారించగా, నేరాన్ని ఒప్పుకున్నారు. బైక్‌తో పాటు దాడికి పాల్పడిన కత్తిని స్వాధీనం చేసుకొని, నవీన్‌కుమార్‌ను రిమాండ్‌కు తరలించారు. ఇద్దరు మైనర్లను జువైనల్ హోంకు తరలించినట్లు ఇన్‌స్పెక్టర్ తెలిపారు. డీఎస్సై కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభం

టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్ ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న వక్త

మైలార్‌దేవ్‌పల్లి జూలై 27: క్రీడల్లో రాణించాలంటే పట్టుదల, క్రమ శిక్షణ ఎంతో ముఖ్యమని తెలంగాణ రాష్ట్ర టెబుల్ టెన్నిస్ అసోసియేషన్ చైర్మన్ కేకే మహేశ్వరి అన్నారు. మహావీర్ గ్రూప్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో సంరెడ్డి సుదర్శన్‌రెడ్డి స్మారక టోర్నమెంట్‌ను ఇండోర్ హాల్‌లో నిర్వహించారు. సోసైటీ కార్యదర్శి సంరెడ్డి సురేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో క్రీడలను అసోసియేషన్ చైర్మన్ కేకే మహేశ్వరి ప్రారంభించారు. తెలంగాణ నుంచి టేబుల్ టెన్నిస్‌లో ర్యాంకింగ్ సాధించిన విద్యార్థులు ఒలంపిక్స్‌లో దేశ పతకాన్ని మార్చ్ ఫాస్ట్‌లో ప్రదర్శించడం గర్వకారణమన్నారు. ప్రతియేటా 500 మంది క్రీడాకారులకు అన్ని ఏర్పాట్లు సొసైటీ ద్వారా చేస్తున్నట్లు తెలిపారు. కళాశాల సంయుక్త కార్యదర్శి సంరెడ్డి ధనుంజయ్‌రెడ్డి, టీఎస్టీటీఏ ప్రధాన కార్యదర్శి పి.నరేందర్‌రెడ్డి, చీఫ్ రెఫరీ కె.దయాకర్, టోర్నమెంట్ డైరెక్టర్ లక్ష్మికాంత్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఉషశ్రీ, ఏఏఆర్ఎం ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్‌రెడ్డి, డాక్టర్ ఉదయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహిళ ల భద్రత, మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై వర్క్‌షాప్

జూబ్లీహిల్స్, జూలై 27: మహిళల భద్రత, మాదక ద్రవ్యాల దుర్వినియోగం వల్ల కలిగే ప్రమాదాలపై సైబరాబాద్ పోలీస్ షీటీమ్స్ శనివారం దూలపల్లి ఇన్నోవియస్ ఇంటర్నేషనల్ స్కూల్ సౌజన్యంతో వర్క్‌షాప్ నిర్వహించారు. మహిళల, బాలికల అక్రమ రవాణా, మార్షల్ ఆర్ట్స్‌తో ప్రతిఘటించే మెళకువలు, డ్రగ్స్ వినియోగంతో పెరుగుతున్న నేరాలు తదితర అంశాలపై తెలంగాణ నార్కొటిక్స్ బ్యూరో అధికారులతో కలిసి విద్యార్థులకు అవగాహన కల్పించారు.

31న చలో అసెంబ్లీని జయప్రదం చేయాలి

హిమాయత్‌నగర్ ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేశం

హిమాయత్‌నగర్, జూలై 27: రాష్ట్రంలోని ఆటో, క్యాబ్ డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న జరిగే చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలంగాణ ఆటో, క్యాబ్ మోటార్, ట్రాన్స్‌పోర్టు, డ్రైవర్స్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.వెంకటేశం పిలుపునిచ్చారు. శనివారం హిమాయత్‌నగర్‌లోని ఎస్ఎన్‌రెడ్డి భవన్‌లో నిర్వహించిన యూనియన్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలను అమలు చేసి, ఏడాదికి రూ.12వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీలో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లకు రోజువారీ గిరాకీ లేదన్నారు. గ్రేటర్‌లో కొత్త ఆటోలకు పర్మిట్లు ఇచ్చి, ఆటో మీటరు చార్జీలను పెంచాలని కోరారు. రవాణాశాఖ అధికారులు, ట్రాఫిక్ పోలీసులు పలు రూపాల్లో చలాన్లు విధిస్తూ మరింత ఆర్థిక భారం మోపుతున్నారని ఆరోపించారు. తమ సమస్యలను పరిష్కరించేంత వరకు ఉద్యమాలు చేస్తామని ఆయన హెచ్చరించారు. సమావేశంలో నాయకులు కొంరెల్లి బాబు, సీహెచ్ జంగయ్య, ఎండీ ఒమర్‌ఖాన్, భిక్షపతియాదవ్, ఎస్.అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇన్వెస్టిచర్ వేడుకలు

విద్యార్థులను అభినందిస్తున్న ప్రతినిధులు

మైలార్‌దేవ్‌పల్లి, జూలై 27: అత్తాపూర్‌లోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో శనివారం ఇన్వెస్టిచర్ వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రిన్సిపాల్ అన్నపూర్ణ, మిల్లెట్ బ్యాంక్ వ్యవస్థాపకురాలు డాక్టర్ నిధాఫాతిమా, రాజేంద్రనగర్ పీసీ సత్యనారాయణ హాజరైయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

ఘటాల ఉరేగింపునకు రావాలని ఎమ్మెల్యేకు ఆహ్వానం



హిమాయత్‌సాగర్‌లో జరుగనున్న ఘటాల ఉరేగింపునకు రావాలని మాజీ సర్పంచ్ ఆంజనేయులు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. – బండ్లగూడ

కమ్మరి, వడ్రంగి సమస్యలపై అసెంబ్లీలో చర్చించండి



ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

హిమాయత్‌నగర్,జూలై 27: రాష్ట్రంలోని కమ్మరి, వడ్రంగులు ఎదుర్కొంటున్న సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించాలని శనివారం హిమాయత్‌నగర్‌లోని మఖ్దూం భవన్‌లో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుకు తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ మనుమయ సంఘం ప్రతినిధిబృందం వినతిపత్రం అందజేసింది. ప్రతినిధులు ఆండోజ్ రవీంద్రచారి, టీ. శ్రీరాములు పాల్గొన్నారు.

విద్యుత్ షాక్‌తో యువతి మృతి

ఖైరతాబాద్, జూలై 27: విద్యుత్ షాక్‌తో యువతి మృతిచెందిన సంఘటన ఖైరతాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కరీంనగర్‌కు చెందిన కె.సౌమ్య (20) ఖైరతాబాద్‌లో నివాసముంటూ ఓ ప్రైవేట్ దవాఖాన నర్స్‌గా పనిచేస్తుంది. శుక్రవారం సాయంత్రం డ్యూటీకి వెళ్లలేదు. దీంతో ఆమె స్నేహితుడు ప్రశాంత్ ఫోన్ చేశాడు. ఎంతకూ లిఫ్ట్ చేయకపోవడంతో గదికి వచ్చి తలుప